కర్నూలు | నంద్యాల
వార్త
27 నవంబర్ 2022 ఆదివారం పేజీలు 4

# రాజ్యాంగ ఫలాలు అందరికి అందించిన ఘనత మోడీదే..!

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్**

**ఆదోని,నవంబరు 26,ప్రభాతవార్త :** రాజ్యాంగ ఫలాలు అందరికి అందించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, పట్టణ అధ్యక్షుడు మహదేవలు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో బిజెవైఎం నగర అధ్యక్షుడు శ్రీకాంత్ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన సౌకర్యాలను అందచేయడంలో కేంద్రప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ వైద్యం,విద్య, విద్యుత్ ,గ్యాస్,మరుగుదొడ్ల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్,బిజెపి నాయకులు నాగేష్,వెంకటేష్, విజయ్‌కుమార్,అంజాయ్ తదితరులు పాల్గొన్నారు.





అటెండర్‌చే..

# వెట్టి చాకిరి..!

**- కారును క్లీన్ చేయించుకున్న వైనం**

**ఆదోని టౌన్, నవంబర్26, ప్రభాతవార్త ;** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఓ ఉన్నత అధికారిని అటెండర్ చేత కారును, అద్దాలను గుడ్డతో క్లీన్ చేయించుకున్న సంఘటన శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఉన్నాయి. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అధికారి తన సొంత కారును కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్‌తో కారుపై ఉన్న దుమ్ము, ధూళిని తొలగించాలని ఆదేశించారు. దీంతో విధుల్లో ఉన్న అటెండర్ ఏమి చేయలేక విధుల్లో భాగంగా భావించి పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఉన్నతాధికారి ఆదేశాలు బేఖాతరు చేయలేక కారు మొత్తాన్ని గుడ్డతో క్లీన్ చేశాడు. ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఈ తతంగం వార్తా కెమెరా కంటపడింది. అయితే కింది స్థాయి ఉద్యోగులకు, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో దశ దిశా చేయాల్సిన ఉన్నతాధికారి ఇలా అటెండర్‌చే వెట్టిచాకిరి చేయించుకోవడంపై కార్యాలయంలో చర్చనీయాంశంగా మారింది.



- విస్తృతంగా వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు
- పైన్లతో హడలిపోతున్న ప్రజలు
- రోడ్లమీదకు రావాలంటే.. వాహనదారుల్లో వణుకు

రహదారి భద్రతలో భాగంగా పోలీసు శాఖ ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌లోడ్, హెల్మెట్ ధరించడం,డ్రైవింగ్ లైసెన్స్, రాంగ్ రూట్ వంటి తదితర అంశాలపై కఠినంగా వ్యవహరిస్తోంది. ఎవరైనా రక్షణ, భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే అక్కడికక్కడే పోలీసు సిబ్బంది ఫోన్లలో ఫోటోలు తీసి పక్కా ఆధాకాలతో జరిమానా విధిస్తున్నారు. రహదారి భద్రల, ప్రజల ప్రాణాల పట్ల ఎంతో భాద్యతతో పోలీసు సిబ్బంది ఈ విధులను నిర్వర్తిస్తున్నారు. అయితే సంధర్బశుద్ది లోపించడం, అనువుగా లేని ప్రదేశాల్లోనూ తనిఖీలు నిర్వహించడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పేరు చెబితేనే ప్రజలు హడలిపోయే పరిస్థితి వచ్చింది. ప్రజల మాన ప్రాణాలను కాపాడేందుకు, కంటికి రెప్పలా పనిచేస్తున్న రక్షక భటులు, సమస్యలతో శిక్ష అనుభవిస్తున్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలను మౌనంగా పాటిస్తూ, విధి నిర్వహణ భారంగా కొనసాగిస్తున్నారు. అయితే జిల్లా అధికారులు రోడ్డు భద్రతపై జరిమానాల కంటే ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్యమని పోలీసు యంత్రంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా వ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో తెలిపారు. దీంతో ట్రాఫిక్ పోలీసు శాఖలో సిబ్బంది కష్టాలు అన్ని..ఇన్ని కావు.

**ఎమ్మిగనూరు ప్రభాతవార్త :**



# పైన్లతో.. పరేషాన్..!

## జిల్లా ఎస్పీ కార్యాలంలో.. 26వ రాజ్యాగ దినోత్సవం

**నంద్యాల క్రైం, నవంబరు 26, ప్రభాతవార్తః** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ రచించిన 26వ రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం జిల్లా ఎస్పీ కార్యాలంయలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, ఆర్ఐ పోతురాజుతో కలిసి కార్యక్రమాని న నిర్వహించారు. ముందుగా డా.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈసందర బ్బంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యంగ పరిరక్షణలో పోలీస్ పాత్రముఖ్యమైందన్నారు. అందులోభాగంగా పోలీసులు సమాజంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో ముఖ్యపాత్ర పోసిషిస్తునా న్నరన్నారు. నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షనలో బాధ్యతాయుత మైన సేవలు అందించాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారతదేశాని న ఒకతాటిపై నడిపే రాజ్యాంగమని అది కేవలం గ్రంధం కాదు 125 కోట్ల భారతీయుల అత్మబ భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనకు మార్గమన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం నవంబరు 26ను స్మరించుకుంటున్నా మన్నారు. అమూల్యమైన రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా భారత ప్రజలమైన మేము భారతదేశ సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా అందలి పౌరులందరికి సామాజిక, అర్థిక, రాజకీయనా ్యయం భావం వాటిపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు అల్లా వుద్దిన్, సోమశేఖర్, దాదాపీర, వీరన్న, అఫీసు సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆ పాఠశాలలో..

# అన్ని ఆ పిల్లలే..!

**- విద్యకు బదులు పనులు చేస్తున్న వైనం..**



**ఆదోని రూరల్,నవంబరు 26,ప్రభాతవార్త :** తమ పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశ్యంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యాభోదన నేర్చుకునేందుకు పాఠశాలలకు పంపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ పాఠశాలలకు ఆంగ్ల,తెలుగులో విద్యాభోదనలు అందించాలని నాడు-నేడు పథకం కింద పాఠశాలలను అభివృద్ది చేస్తూ పిల్లలకు నాణ్యమైన విద్యాభోదన నేర్పేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పాఠశాలను శుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కావెంజర్స్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వం నుంచి వేతనాలను అందచేస్తుంది. కానీ కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాలలను ఆ స్కావెంజర్స్ శుభ్రం చేయకుండ విద్యార్థులతో పనులు చేయిస్తున్న వైనం. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో విద్యార్థుల చేత పాఠశాలలను శుభ్రం చేయించడమే కాకుండ ఉపాధ్యాయులు మద్యాహ్న భోజనం చేసిన తర్వాత వారు తిన్న టిఫిన్ బాక్స్‌లను కూడా విద్యార్థుల ద్వార శుభ్రం చేస్తుండడంతో విద్యార్థులు పాఠశాలలకు విద్యాభోదన నేర్చుకునేందుకు వెళ్తున్నారా..?లేక పాఠశాలలో పనులు చేయడానికి వెళ్తున్నారా..?అని పిల్లల తల్లిదండ్రులు,ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఈ పనులు చేస్తే ప్రభుత్వం నుండి వేతనం తీసుకుంటున్న (స్కావెంజర్స్) ఏం పని చేస్తున్నట్లు..ప్రభుత్వం నుండి వేతనం ఒకరికి..పని మాత్రం విద్యార్థులకు..అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద పాఠశాలలు అభివృద్ది చేసేందుకు నిధులను విడుదల చేసింది. ఈ నారాయణపురం గ్రామంలో పాఠశాల అభివృద్ది కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.23లక్షలు మంజూరు చేసింది. అయితేఏ ఇందులో రూ.8లక్షల పని జరిగినట్లు సమాచారం. ఇక్కడ జరిగిన పనిలో మాత్రం నాసిరకం పనులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పనులకు జరిగిన ఇసుకను చూస్తే నాసిరకంగా ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులను నాసిరకంగా చేస్తూ అధికారులు తమ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణ. చేసిన పనులకు కూడా నీటి క్యూరింగ్ సరిగా చేయడం లేదని ఇలా చేయడం వల్ల నాణ్యత లోపం కారణంగా త్వరగా పాడైపోతాయని ఈ విధంగా చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన నిధులను వృధా చేస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.




## ఆలయాన్ని సందర్శించిన విశాఖ శారదా పీఠాధిపతిస్వామి



**కౌతాళం, నవంబర్26, ప్రభాతవార్త :** ప్రచాకరకర్తగా దేవాలయాను సందర్శి స్తూ ఉరుకుంద ఈరన్నస్వామి వారి దేవస్థానాన్ని విశాఖ శారదాపీఠాధిపతిస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారి,ఈఓ వాణి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వేదపండితుల ద్వారా ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా కృషి చేయాలి

- అల్లుగుండు జగనన్న కాలనీ లే అవుట్‌ను పరిశీలించిన కలెక్టర్
- హౌసింగ్ శాఖ,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా కృషి చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అధికారులకు సూచించారు.మండలంలోని అల్లుగుండు గ్రామంలోని జగనన్న కాలనీలో లే అవుట్‌ను జిల్లాకలెక్టర్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు.నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల్లో ఎంత పురోగతి సాధించారని హౌసింగ్ డిఇని వివరాలు అడిగి తెలుసుకున్నారు. 115 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా వాటిలో 32 ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకుందని,రూఫ్ కాంక్రీట్ లెవల్‌లో 17 ఉన్నాయని,రూఫ్ లెవెల్‌లో 5 ఉన్నాయని మిగతా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని జిల్లాకలెక్టర్‌కు వివరించారు.ఇళ్లు నిర్మించుకోవడంలో ఇబ్బందిగా ఉన్న వారికి థర్డ్ ఆప్షన్ కింద ఇళ్లు నిర్మించి ఇస్తామని లబ్దిదారులకు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం మహిళలకు అభివృద్ది కోసం ఇంటి నిర్మాణానికి నగదు మంజూరు చేయడమే కాక వారు పొదుపు సంఘాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.35వేల రుపాయలు బ్యాంకు రుణం అందజేయడం జరుగుతుందని వివరించారు.

**- హౌసింగ్ శాఖ,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లాకలెక్టర్ :** వెల్దుర్తి మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జిల్లాకలెక్టర్ సమావేశం నిర్వహించారు.గ్రామాల్లోని ఇళ్ల నిర్మాణాలలో పురోగతిపై,వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించి మండలంలోని గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా దిశానిర్దేశం చేశారు.అబ్దిదారులను ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా వారిని అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు.మీ తీరు చూస్తుంటే మీరు మాట్లాడుతున్నది వింటుంటే ముందు ఇంటి స్థలాలు ఉండి ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు ఎలాంటి అవగాహన కల్పించక పోవడం తెలుస్తుందని జిల్లాకలెక్టర్ హౌసింగ్,ఇంజనీర్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా మీరు తీసుకుంటున్న వేతనాలకు లోబడి పనిచేయాలన్నారు.ఉద్యోగం చేస్తున్నామంటే ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు.ఎవరైనా సరే విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ డిడి నాగిని,హౌసింగ్ పిడి వెంకటనారాయణ,డిఇ గురుప్రసాద్,ఇంచార్జ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్,ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఆర్ఐ అబ్దుల్‌కలాం,విఆర్వోలు,వైకెపి సిబ్బంది,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించండి

**- రాజ్యాంగాన్ని అందరు గౌరవించాలి : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్తః** ప్రపంచంలోనే భారతదేశ రాజ్యాంగానికి విశిష్టస్థానం ఉందని రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో రాజ్యాంగాన్ని అమోదించి 73 సంవత ్సరాలు పూర్తిచేసుకున్న సందర్బంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలె్ క్టరుతో పాటు జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, అన్ని కార్యాలయ అధికారులు డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ రాజ్యాంగంలోని నిర్దేశించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడ గుర్తెరిగి విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలు మెచ్చే రీతిలో అంకితభావంతో సేవలు అందించాలన్నారు. ప్రతికార్యాలయంలో నిబంధనలకనుగుణంగా పనిచేస్తే ప్రజల్లో నమ్మకం ఉంటుందన్నారు.1949లో రూపొందించిన రాజ్యాంగంలోని అంశాలను పరిగణలోకి తీసుకొని నేటివరకు ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగుతు న్నాయి. స్పందన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. గంపెడాశతో ప్రజలు వస్తారని వారు సమస్యలు తెసుకొని పరిష్కరించేదిశలో అధికారులు కృషిచేసి అర్జీదారునికి న్యాయం చేయాలని అదేశించారు. పదోన్నతులతో పైస్థాయికి వెళ్లె కొలది బాధ్యతలు మరింత పెరుగుతాయని పేర్కొన్న ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా నియమ నిబంధనల మేరకు ప్రజలకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. అనంతరం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.



# భారత రాజ్యాంగం ఎంతో ప్రాముఖ్యత కలిగినది : జిల్లా కలెక్టర్

**: డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ మరియు అధికారులు.**

**కర్నూలు, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగినది, రాజ్యాంగ విశిష్టతను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్ఓ మల్లిఖార్జునుడు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగం పీఠికను జిల్లా అధికారులు అందరితో చదివించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 1949వ సంవత్సరం నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుందని, అనంతరం 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చినందుకు గాను ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా అంటారన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్, షెడ్యూల్స్ లోని అంశాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రెండు సంవత్సరాల 11 నెలల పాటు కష్టపడి భవిష్యత్ తరాలకు రాజ్యాంగం ద్వారా దశ దిశ నిర్దేశించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తూ తమ భావాలు, ఆలోచనలను వ్యక్త పరచే అవకాశం రాజ్యాంగం కల్పించిదన్నారు. అధికారులు ప్రజలకు సేవ చేసే బాధ్యత రాజ్యాంగం కల్పించిందని ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాడీవేడీగా.. సర్వసభ్య సమావేశం



**గడివేముల, నవంబర్24, ప్రభాతవార్త ;** స్థానిక మండల్ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారంనాడు ఎంపీపీ నాగమద్దమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. చిందుకూరు గ్రామ సర్పంచ్ అనసూయమ్మ గ్రామంలోమినరల్ వాటర్ ప్లాంట్ స్థలాన్నికొతలతు వేయలేదని, జాతీయ ఉపాధిహామీ పథకంలో ఒక గ్రూపు పేరిట బినామీ పేర్లు , చనిపోయిన వ్యక్తుల పేర్లు హాజరునమోదు చేసి బిల్లులుచేసుకున్నారని ఎమ్మెల్యే ముందు ఆరోపణ చేశారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాఉతూ చిందుకూరు గ్రామంలో మినరల్‌వాటర్ ప్లాంట్ స్థల సమస్యను కొలతలు నిర్వహించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో చనిపోయిన వ్యక్తుల పేర్లు బినామీ పేర్లు వాడి బిల్లులు చేస్తే అలాంటి వారిపై కఠిన చరయలు తీసుకుంటామన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 884 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఎస్ఆర్‌బీసీకి అంరినీ గాలేరు నదులకు నీరు వచ్చే పరిస్థితి ఉందన్నారు. అది కూడా పంపింగ్ చేసుకుంటనే నీరు వస్తుందని గుర్తు చేశారు. అమరావతిని రాజధాని చేసి అభివృద్ధి చేస్తే మళ్ల కొద్ది రోజుల తర్వాత హైదరాబాద్ పరిస్థితి వస్తుందని, కాబట్టి మూడు రాజధానులకు మద్దతు ఇచ్చి వచ్చేనెల 5వ తేదీన కర్నూలులో న్యాయ రాజదాని ఏర్పాటుకై తలపెట్టిన కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలందరూ వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయ సింహారెడ్డి, ఈఓపార్‌డీ కాలిక్‌బాషా, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసలీఉ, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఫైన్లతో పరేషాన్.!

(మొదటి పేజీ తరువాయి)

ఒకరు సెలవుపై వెళ్లితే..ఆయన తిరిగి వచ్చే వరకు మరొకరికి సెలవు ఇచ్చే పరిస్థితి లేదని, ఒకవేళ ఏదైనా అత్యవసరమైతే సంబంధిత ఉద్యోగి కష్టాలు అంతా ఇంతా కాదని, సెలవు కోసం స్థానిక అధికారిని ప్రసన్నం చేసుకోవడానికి కుస్తీ పడాల్సి వస్తోందని ట్రాఫిక్ పోలీసు శాఖలో సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఇలా ఫైన్లతో వాహనదారులే కాదు..ఫైన్లు వేసే ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కూడ పరేషాన్ అవుతున్నట్లు సమాచారం.

**- విస్తృతంగా తనిఖీలు..!**

ఎమ్మిగనూరు నియోజక వర్గ వ్యాప్తంగా పోలీసు శాఖ అధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. నలుగురైదుగురు పోలీసుల సిబ్బంది కలసి రోడ్ల మీద వచ్చిపోయే వాహనాలను ఆపుతున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లు తెలిస్తే అక్కడికక్కడే ఫైన్లు విధిస్తున్నారు. వాహనం నంబర్ ఇంటర్నెట్‌లో చెక్ చేసి సదరు వాహనంపై గతంలో ఏమైనా ఫైన్లు ఉన్నాయా..?అని పరిశీలిస్తున్నారు. పెండింగ్ ఫైన్లు ఉంటే వాటిని క్లియర్ చేయాలని ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగానే కోరుతున్నారు. ఎవరి పట్ల దురుసుగా ప్రవర్తించడం, అవమానీయంగా వ్యవహరించడం వంటివి జరగడం లేదు. అయితే వాహనం ఆపడం మొదలు చెకింగ్ ప్రక్రియ పూర్తై ఫైన్లు చెల్లించేందుకు ఐదు, పది నిమిషాల వరకు సమయం పడుతోంది. అప్పటి వరకు సదరు వాహనంపై ప్రయాణించే వాళ్లను ఇరకాటంలోకి నెట్టేస్తోంది. అంతేకాకుండా కొంత మంది వాహనదారులు రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఫైన్ల తీరును దూరం నుంచి పసిగట్టి వెనుక నుంచి వచ్చే వాహనాలను చూసుకోకుండా వెనుతిరిగి అడ్డదారిలో వెళ్లిపోతున్నారు. కొంతమంది వాహన దారులు ఇలా చేయడం వల్ల ప్రమాదాలకు గురైనట్లు సమాచారం.

**- రోడ్లమీదకు రావాలంటేనే..!**

ప్రధాన రహదారులు మొదలుకొని చిన్నపాటి రోడ్ల వరకు తనిఖీలు జరుగుతున్నాయి. షాపింగ్ కోసం, బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఇలా ఇళ్ల నుంచి ఏచిన్న అవసరం కోసం బయటకు వెళ్లినా కచ్చితంగా తనిఖీలు ఎదురవుతున్నాయి. ఈ తనిఖీలు ప్రక్రియ పూర్త య్యే వరకు సదరు వాహనాల్లో ప్రయాణిస్తున్న మహిళలు, చిన్నా,పెద్దా తేడా లేకుండా అంతా రోడ్లపైనే నిల్చోవాల్సి వస్తోంది. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే రోడ్ల మీద, పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీ పూర్తయ్యే వరకు ఎదురు చూడటం మహిళలకు ఇబ్బందిగా మారుతోంది. ఎంతో దూరం నుంచి ప్రయాణించి ఇళ్లకు వెళ్లి సరదా కబుర్లతో గడపాల్సి న సమయానికి విస్తృత తనిఖీలు బ్రేకులు వేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. దీంతో చాలా మంది పని ఉన్నా రోడ్ల మీదకు రావాలంటేనే హడలిపోతున్నారు. ఏదైనా శుభకార్యానికి బంధువుల ఇళ్లకు వెళ్లాలన్నా, షాపింగ్ చేయాలన్నా సంకోచిస్తున్నారు. బస్‌స్టేషన్ నుంచి తమ వాళ్లనీ తీసుకు వచ్చేందుకు మగవాళ్లసైతం వెనకడుగు వేస్తున్నారు. వాహన తనిఖీల ఉద్దేశం మంచిదే అయినా కొన్ని సంధర్భాల్లో మహిళలకు, వృద్దులకు ఇబ్బందికరంగా మారుతోం దని వాహనదారులు చర్చించుకుంటున్నారు. పాత ఫైన్లు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేరే మార్గం ఏర్పాటు చేయాలని వాహన దారులు కోరుతున్నారు.

## విద్యారంగానికి పెద్దపీఠ



**ఆస్పరి,నవంబరు 26,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో విద్యారంగానికి పెద్దపీఠ వేశారని సర్పంచ్ హరికృష్ణ,వైసిపి నాయకులు బసవరాజులు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నహోతూరు బిసి హాస్టల్‌లో వార్డెన్ అనిమిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి పెద్దపీఠ వేశారన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం అమ్మఒడి ద్వార వారి తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.15వేలు వేస్తున్నారన్నారు. అలాగే విద్యాకానుక, విద్యాదీవెన కూడా ఇస్తూ పై చదువులకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు భోజనం,కాస్మోటిక్,దుప్పట్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ వసతి గృహంలో దాదాపుగా 168మంది విద్యార్థులు ఉన్నారన్నారు. 168మంది విద్యార్థులకు 2దుప్పట్లు మంజూరు చేశారన్నారు. అలాగే నాడు-నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కాంట్రాక్టర్ శీను,వర్కర్స్ వెంకటేష్,సిద్దు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు నవంబర్ 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్స వ వేడుకలు శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని దీక్షా జూనియర్ కళాశాలలో సీఈఓ తిరుమల రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయవాది మల్లికార్జున హజరయ్యారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసంధర్భంగా న్యాయవాది మల్లికార్జున మాట్లాడుతూ రాజ్యాంగ రచనా కమిటి అధ్యక్షులు అంబేద్కర్ నేతృత్వంలో సభ్యులు రెండు సంవత్స రాల 11నెలల 18 రోజులు ప్రపంచంలోని ఆయా దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని తయారు చేసి భారతీయులకు కానుకగా ఇచ్చారని గుర్తు చేశారు. రాజా ్యంగం ద్వారానే దేశ పాలనకు దిశానిర్దేశం చేశారని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఇంతటి గొప్ప రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సి న భాద్యతగా గుర్తించుకోవాలని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఉన్న షెడ్యూళ్లు, ఆర్టికల్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిల్ మాధవి, మునిస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పాణ్యం, నవంబర్26, ప్రభాతవార్త ;** మండలంలోని కౌలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 73వ రాజ్యాంగ దినోత్స వ అమలు వేడుకలను నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ రాజ్యాంగంలో అమలులోనికి వచ్చిన జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్స వంగా జరుపుకోవాలని నిర్ణయించింది. అయితే రాజ్యాంగం అమలులోనికి వచ్చిన జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్స వంగా జరుపుకోవాలని ఇప్పటివరకు ఆనవాయితీ, అయితే రాజా ంయగ రచనను పూర్తి చేసుకుని రాజ్యాంగ రచన సంఘంరాజా ంయగ పరిషత్‌ల ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ హోదాలో డా.బి.ఆర్.అంబేద్కర్ 1949 జనవరి 26వ తేదీన నాటి నేతలకు సమర్పించారన్నారు ఈ కార్యక్రమంలో కౌలూరు ఎంపీటీసీ సభ్యులు యంగ్ అండ్ డైనమిక్ హీరో నల్లల విజయభాస్కర్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి సులోచనమ్మ,సచివాలయ సిబ్బంది డిస్కో రాజా, మైనార్టీ నాయకులు రోగన్న, ఉండ్రాల్, రామకృష్ణ, వినోద , గుండి, ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్స వ వేడుకలను శనివారంనాడు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు సోషల్ ఎగ్జిబిషన్‌లో పార్లమెంటు భవనం, రాజ్యాంగం విధులు, హక్కులు, భారతరాజ్యాంగం మోడల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ పాల్గొన్నారు.

## ఎంటీఎస్‌పై ఎంపీఈఓలు ఎమ్మెల్యేకువినతి

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఏపీ ప్రభుత్వ వ్యవసాయశాఖలో పనిచేసుత్న్ను 1611 మంది ఎంపీఈఓలు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి శనివారం ఎంటీఎస్ (మినిమమ్ టైం స్కేల్) ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడివేముల ఎంపీఈఓలు రామకృష్ణ, రేవతి, మంజుల, శ్యామల, మాధవీలత, కవితభాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘననివాళి

**సిబెళగల్,నవంబర్26,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్,వెటర్నరీ ఏడీ ప్రసన్న బాబు అధ్యక్షతన శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 72సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధికారులతో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికి మరవలేనివని ఆయన కొనియడారు.దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అందరికి అనువైన రీతిలో రాజ్యాంగాన్ని నిర్మించి అందరి మన్ననలను పొందారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ.సి.రాముడు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ గోనె నాయక్,ఈవోఆర్డీ సందీప్,ఏపీఎం వెంకటస్వామి,వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్,ఏపీవో లక్ష్మన్న,గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ స్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవం

**ఆస్పరి,నవంబరు 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో నారాయణ స్కూల్‌లో రాజ్యాంగ దినోత్స వాన్ని కరస్పాండెంట్ నరేష్ ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ ఆచారి మాట్లాడుతూ దేశం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని ధారపోశారన్నారు. ఆయన జీవిత చరిత్ర ప్రతిఒక్కళ్లను ఎంతో ప్రేరణ కలిగిస్తుందన్నారు. చిన్నప్పటి నుండే ఆయన ఎన్ని కష్టాలు పడ్డారు..కష్టపడి ఎలా చదువుకున్నారో..ఆరోజుల్లోనే అందరికి తెలియదన్నారు. ఆయన జీవితంలోని ముఖ్యఘట్టాలను నవంబరు 26న విద్యార్థులకు తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాల కోసం శ్రమించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. మన దేశంలో ప్రతిఒక్కరికి సమానమైన హక్కులు,స్వేచ్ఛ ఉండాలని ఆయన జీవితాన్ని దేశం కోసం త్యాగం చేశారని ఆయన కొనియాడారు. ప్రతి విద్యార్థి ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ సతీష్‌కుమార్,ఉపాధ్యాయులు అరుణ,జోస్న,రమా,శ్వేత,రేష్మా,గౌసియా, గంగమ్మ, శరత్,నారాయణ, రామకృష్ణ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికా విద్య అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ.. స్పందించిన అధికారులు

**కర్నూలు నవంబర్26, ప్రభాతవార్త :** కర్నూలు పట్టణం లక్ష్మి నగర్ కు చెందిన సుశీలమ్మ శ్రీనివాస్ దంపతులు కూలిపని చేసి జీవనం సాగిస్తున్నారు.వారు పిల్లలను చదివించే స్తోమత లేక కూతురు గాయత్రిని స్కూలు మానిపించారు.జెఎన్ఆర్ నగర్ సచివాలయం, కర్నూల్ అర్బన్ కు చెందిన మహిళా పోలీస్ ఉమామహేశ్వరమ్మ , కె.శ్రీనివాస్ గారికి - జిల్లా సమన్వయకర్త - సచివాలయ శాఖ వారికి సమాచారం తెలియచేశారు. కె. శ్రీనివాస్ గారు బాలికా విద్య అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లా కలెక్టర్ గారి అనుమతి తో ఏఎల్‌సీవో సర్వ శిక్ష అంతియను మరియు డిప్యూటీ డిఇఓ గారి సిఫార్సు లేఖతో ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్ నందు చేర్పించారు మరియు డీడీ సాంఘిక సంక్షేమ వారి సహకారం తో హాస్టల్ వసతి కల్పించారు . సుశీలమ్మ తన కూతురు గాయత్రిని స్కూలు లో జాయిన్ చేయడానికి సహాయం చేసిన అదికారులందరికి ధన్యవాదాలు తెలిపారు.



## సమానత్వానికి సూచిక రాజ్యాంగ దినోత్సవం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 26, ప్రభాతవార్త:** దేశంలోని బడుగు బలహీనవర్గాలకు దళితులకు సామాజిక ఆర్థిక రాజ్యాంగాన్ని నిజమైన సమానత్వానికి ఉపయోగపడలేదని సాధించలేకపోయారని నంద్యాల పార్లమెంటు సభ్యులుపోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించకొని సంవిధాన దినోత్స వంగా జాతీయ న్యాయదినోత్ స వంగా రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శమని పేర్కొన్నారు. శనివారం భారత ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ మద్రి బాస్కర్, ఎస్సీ, ఎస్టీ తెగల హక్కుల పరిరక్షణ సంఘ నాయకులు మేకల లింగస్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్ స వాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ సామాజిక సమానత్వ సాధనకు చేసిన నిరంతర పోరాటాన్ని కొనియాడారు. అంబేద్కర్ భావాజాలాన్ని, అలోచన విధానాన్ని విస్తృతంగా వ్యాప్తిచేయడానికి నిరంతరం కృషిచేయాల్సి న అవసరం ఉదని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను వారు ఖండించారు. భారతదేశంలోని ప్రజాసా ్వమ ్య పార్లమెంటరీ వ్యవస్థకు రాజ్యాంగమే స్ఫూర్తి అని పేర్కొన్నారు. సమావేశంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం..

**కోసిగి, నవంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణా స్థాయిలో సైతం ప్రభుత్వ సేవలు సత్వరమే ప్రజలకు అందించాలనే మహా సంకల్పంతో ఏర్పాటు చేసిన సచివాలయాల్లోని సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై మేజరు గ్రామం కోసిగి సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ ఆగ్రహం వ్యక్తం చేసారు.. శనివారం సాయంత్రం సర్పంచ్ అయ్యమ్మ కోసిగిలోని పలు సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా పలు సచిదాలయాల్లో సిబ్బంది గైర్హాజర్ అయినట్లు తెలుసుకున్నారు.. విధులకు సక్రమంగా రాకుండా వచ్చినా కార్యాలయంలో ఉండకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుసుకున్నారు.. సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. అటెండెన్సులో హాజరు అయినట్లు సంతకాలు ఉన్నాయని, కానీ కార్యాలయంలో మాత్రం సిబ్బంది లేకపోవడంపై సర్పంచ్ అయ్యమ్మ మండిపడ్డారు.. ఈ విషయంపై సంబందిత ఎంపీడివోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాన న్నారు.. ఇప్పటి నుండైనా సచివాలయాల్లోని సిబ్బంది తప్పకుండా విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**ఆదోని రూరల్,నవంబరు 26,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక శ్రీనివాసభవన్ కూడలిలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప, నాయకులు పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్స వ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నీలకంఠప్ప మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మారుతిరావు,సీనియర్ నాయకులు సాయినాథ్,యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్,నిసార్ అహ్మద్,మద్దిలేటి, మాణిక్యరాజు,హుస్సేన్‌భాషా, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మార్చిన ముఖ్యమంత్రి

**హొళగుంద,నవంబరు 26,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ద్వార ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు, పంపాపతి,వైసిపి నాయకులు కుమారస్వామి,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,వైస్ ఎంపిపి భర్త హనుమప్పలు అన్నారు.హొళగుందలోని ఈబిసి కాలనీలో నాడు-నేడు కింద ఉర్దూ ప్రభుత్వ పాఠశాలకు అదనపు గది నిధులు మంజూరు కావడంతో భూమి పూజ చేసి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి తల్లిదండ్రులు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.మంత్రి గుమ్మనూరు జయరాం,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం సయ్యద్‌స్వలెహాబీ, వార్డుమెంబర్ హమీద్, సుభాన్,అబ్దుల్ రెహమాన్,హనీఫ్,ఎంపిపి ఉర్దూ పాఠశాల చైర్మన్ చికెన్ బక్షి,కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**దేవనకొండ,నవంబరు 26,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబు రాజేంద్రప్రసాద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సోషల్ ఉపాధ్యాయులు సదాశివ నాయుడు,అరుణకుమారిలు మాట్లాడుతూ ప్రతిపౌరుడు రాజ్యాంగాన్ని తెలుసుకుని ప్రతిఒక్కరు గౌరవించాలన్నారు. అలాగే ప్రతిపౌరుడి విధులు,అధికారాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసుబ్బయ్య,పిడి మద్దిలేటి పాల్గొన్నారు.

## 'అక్రమ రేషన్ బియ్యం పట్టివేత ..'

**కొలిమిగుండ్ల, నవంబరు 26, ప్రభాతవార్త :** మండలంలోని నందిపాడు గ్రామ సమీపంలో అక్రమంగా తరలి వెళ్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి శనివారం పెర్కొన్నారు. బొలేరో వాహనంలో 55ప్యాకెట్లు రేషన్ బియ్యాన్ని నిందితులు అక్రమంగా తరలిస్తుండగా వాహనంతో సహా అదుపులోకి తీసుకొని, ఐదు మంది నిందితులపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బోలోరో వాహనాన్ని సీజ్‌చేసి, రేషన్ బియ్యం స్వాధీన చేసుకున్నామని అన్నారు.

## 'భారత రాజ్యాంగం మహోన్నమైనది ..'

**కొలిమిగుండ్ల, నవంబరు 26, ప్రభాతవార్త :** డా. బిఅర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే మహోన్నతమైనదని ఎస్టీయు శ్రీనివాసులు, యుటిఎఫ్ సుంకన్న పెర్కొన్నారు. శనివారం స్థానిక సాయిబాబా ఆడిటోరియంలో 73వ రాజ్యాంగం దినోత్స వాన్ని ఉపాధ్యాయ సంఘాలు, కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, కుళ్లాయప్ప, కంబగిరిస్వామి, ఉలువల నరసింహుడు, చికెన్ వెంటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో ముళ్లకంపలు తొలగింపు

**పత్తికొండ,నవంబరు 26,ప్రభాతవార్త :** పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న స్మశానవాటికలో గ్రామ పంచాయతీ తరుపున జెసిబితో ముళ్లకంపలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ గౌరవ సలహాదారులు నాగరత్నమ్మ,పల్లె ప్రతాప్‌రెడ్డిలు ముళ్లకంప తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు భాష,సుంకన్న,మస్తాన్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్తా ప్రభావం .. 'అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో పైప్‌లైన్ నిర్మాణ పనులు'

**అంకిరెడ్డిపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 26, ప్రభాతవార్త :** "అంకిరెడ్డిపల్లెలో తాగునీటి ఎద్దడి .." అనే శీర్షికన వార్త దినపత్రికలో గురువారం వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. అంకిరెడ్డిపల్లె గ్రామంలోని వడ్డె కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతన పైప్‌లైన్ పనులు శనివారం చురుగ్గా కొనసాగుతున్నాయి. పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ దత్తత గ్రామం కావడంతో, అల్ట్రాటెక్ వారి రూ.4.5లక్షల నిధులతో పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నారు.

## ఉద్యోగుల సంక్షేమమే ఆర్‌జెయూపి ధ్యేయం

**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వానికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తు పిఆర్‌సికి సంబంధించిన విలువైన సమాచారాన్ని కరదీపికలో వచ్చిన విలువైన పుస్తకమని జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎం అనురాధ పేర్కొన్నారు. శనివారం ఆర్‌జెయూపి అధ్వర్యంలో పిఆర్సీ జిఓల కరదీపక అవిష్కరించారు. రాష్ట్రజాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజీ వీర బ్రహ్మం అధ్వర్యంలో డిఇఓ కార్యాలయంలో కరదీపకను విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ వేతన సవరణకు సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ ఉత్తర్వులను సంకళం చేసి ఒకపుస్తకరూపంలో విడుదల చేయడం శుభపరిణామం అన్నారు. ఎంతో శ్రమకోర్చి విశ్లేషణ చేసి ఈపుస్తకాన్ని రూపకల్పన చేశామన్నారు. అవసరమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన ్షనర్లకు ఉచితంగా అందిస్తామన్నారు. అన్నిరకాల ఉత్తర్వులను ఒక పుస్తకరూపంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోస్పాడు మండల ఎంఇఓ కరీమ్, ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేషఫణి, కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, సంఘ ప్రతినిదులు నరేంద్ర, మాబుబాష, లింగమయ్య, ఉశేన్‌మియా, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపంటను పరిశీలించిన డిపిఎం

**పగిడ్యాల, నవంబరు 26,ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగుచేసిన యువరైతు పగడం వెంకటేశ్వర్లు పత్తిపంటను డిపిఎం నరేంద్రారెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఐదు సంవత్స రాలు నుండి ప్రకృతి వ్యవసాయంతో వివిధరకాల పంటను సాగుచేస్తున్న యువరైతు పగడం వెంకటేశ్వర్లు ఉన్నత విద్యావంతుడైనా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిసూ ్తు పలువురి వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పిస్తున్నారు. వెంకటేశ్వర్లు ఖరీఫ్ సీజన్‌లో పత్తిపంటను సాగుచేశారు. అయితే చాలా మంది రైతులు సాగుచేసిన పత్తిపంట వర్షాభావపరిస్థితులవల్ల బాగాలేనందున పత్తిపంటను పాచివేశారు. అయితే వెంకటేశ్వర్లు సాగుచేసిన పత్తిపంటకు ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగుచేసిన నందున ఏలాంటి నష్టంవటిల్లలేదు చీడపీడలుకూడా దరిచేరనందున పంట బాగువుంది. దీంతో సమాచారం తెలుసుకున్న డిపిఎం నరేంద్రారెడ్డి పంటను పురిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ఏలా చేస్తున్నారు ఏలాంటి పద్దతులు పాటిస్తున్నారనీ వెంకటేశ్వర్లు ను ప్రశ్నించి సమాధానం రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్‌ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కల్లూరు,నవంబర్26,ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని 33వ వార్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దగ్గర 73వ రాజ్యాంగ దినోత్స వాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు పలువురు కార్పొరేటర్లు విచ్చేశారు.అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకరి తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,33వ వార్డు కార్పొరేటర్ మైతాపు నరసింహులు,కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ మిదివేముల ప్రభాకర్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్సీ సెల్ సందెపోగు శివ,స్టాండింగ్ కమిటీ మెంబర్ సానా శ్రీనివాసులు,35వ వార్డు కార్పొరేటర్ సాపూరి మాధురి,సుదర్శన్‌రెడ్డి,కార్పొరేటర్లు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల జెండర్ కమిటీ ఏర్పాటు

**అవుకు,నవంబర్26,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని వైకేపీ కార్యాలయంలో శనివారం మండల జెండర్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,మండల అభివృద్ధి అధికారి ఆజాంఖాన్,మండల తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంఈవో శ్రీధర్‌రావు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగసుంకమ్మ మరియు వీవోఏ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోక్స్ చట్టం,బాలికల రక్షణ,లింగవివక్షత,బాల్యవివాహాలు,గృహహింస,దిశ యాప్‌ల పై మొదలైన అంశాల పై అధికారులు చర్చించారు.అనంతరం మండల జెండర్ కమిటీ మరియు జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.మండల జెండర్ కమిటీగా ఎంపిడివో ఆజాంఖాన్,తహసీల్దార్ శ్రీనివాసులు,ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,ఎంఈవో శ్రీధర్‌రావు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగసుంకమ ,వైకేపీ ఏపీఎంలు ఉన్నారు.

## సీజ్ చేసిన వాహనాలు వేలం

**పత్తికొండ,నవంబర్26,ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పత్తికొండ సబ్‌డివిజన్ పరిధిలో పత్తికొండ సర్కిల్,వెల్దుర్తి సర్కిల్,పత్తికొండ యూపీఎస్ పరిధిలో పోలీస్‌స్టేషన్‌లలో ఉన్న ఎక్సైజ్ కేసుల్లో సీజ్‌చేసిన వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు పత్తికొండ అర్బన్ సీఐ మురళీమోహన్ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో పది వాహనాలు,క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో 5,పత్తికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో 33,తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో 10,వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో 15,జొన్నగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 వాహనాలను సీజ్ చేశారని తెలిపారు.వీటిని 27వ తేది ఆదివారం వేలంపాట వేయనున్నట్లు ఆయన తెలిపారు.పత్తికొండ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆసక్తి గలవారు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసిన జిల్లా మేనేజర్

**పత్తికొండ,నవంబర్26,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ షర్మిలా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరుపట్టిక,మెనూ పట్టికను,బాలింతలు,గర్భవతులు రిజిస్టర్‌ను ఆమె పరిశీలించారు.అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్లు సక్రమంగా లేవని,మెనూ చార్ట్ నోటీసు బోర్డులో లేకపోవడంతో ఆమె అధికారుల పై అసంతృప్తి వ్యక్తం చేశారు.బాలింతలు,గర్భవతుల రిజస్టర్ల నిర్వహణ సక్రమంగాలేదని,పిల్లల హాజరు పట్టికలో సంతకాలు లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.గర్భవతులు,బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాన్ని వస్తు_న్నారా లేదా అని తెలుసుకోవడం జరిగిందన్నారు.ఆ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నపిల్లకు ప్లేట్లు,పలకలు,రైమ్స్ పటాలు,ఆట బొమ్మలు సక్రమంగా లేవన్నారు.అంగన్‌వాడీ ఆయా,టీచర్ సక్రమంగా పనిచేయడంలేదని పలువురు అధికారి దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పిల్లల కోసం ఏర్పాటుచేసినటువంటి ఇలాంటివి దుర్వినియోగం చేస్తున్నారని ఆమె అంగన్‌వాడీ టీచర్,ఆయా పై మండిపడ్డారు.కేంద్రానికి వచ్చే పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేంగా ఉండాలని ఆమె సూచించారు.స్థానిక సూపర్‌వైజర్,సీడీపీవోలు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాల పనితీరును పర్యవేక్షించడంలో విఫలమయ్యారన్నారు.కొంత మంది అంగన్‌వాడీ టీచర్లు సీడీపీవో కార్యాలయం చుట్టు తిప్పుతుండడం వల్లనే అంగన్‌వాడీ టీచర్లు ఇలా తయారయ్యారన్నారు. పర్యవేక్షించే అధికారులు కూడా సక్రమంగా పర్యవేక్షించకపోవడం వల్లనే సెంటర్లు ఇలా తయారయ్యారన్నారు.జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఆమె తెలిపారు.అనంతరం గాంధీనగర్ ఎంపిపి స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పాఠశాలలో వంటగదులు,మరుగుదొడ్లు,తాగునీటి వసతులను ఆమె పరిశీలించి పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మధు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె,నవంబర్26,ప్రభాతవార్త:** తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే కృషి చేస్తుందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని తమ్మడపల్లె గ్రామ సచివాలయ పరిధిలో గల రాళ్లకొత్తూరు తండా,రాళ్లకొత్తూరు మరియు మిట్టపల్లె సచివాలయ పరిధిలో గల కాపులపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య ఆయా గ్రామాలకు చేరుకోగానే తమ్మడపల్లె గ్రామసర్పంచ్ వెంకట్రామిరెడ్డి,కాపులపల్లె వైసీపీ నాయకులు పానుగంటి వెంకటేశ ్వర్లులు ఘనస్వాగతం పలికారు.అనంతరం వైసీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గడప గడపను సందర్శించారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల పత్రం,నెరవేర్చిన వాటి కరపత్రాలను అందజేశారు.ప్రజల మద్దతు తమకు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున ్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అర్హులైన అందరికి పథకాలు అందిస్తున్నామని ఇంకా మిగిలిపోయినవారి వివరాలు తెలిపితే వారి కూడా పథకాల ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,వైసీపీ నాయకులు కాపులపల్లె పానుగంటి వెంకటేశ్వర్లు,తమ్మడపల్లె గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి,ఎంపిటిసి రాముడు నాయక్,రాళ్లకొత్తూరు తండా వైసీపీ నాయకుడు తుకారాం నాయక్,గోవిందనాయక్,లక్ష్మినాయక్,బాలు నాయక్,రాళ్లకొత్తూరు గ్రామ వైసీపీ నాయకుల గంట ఈశ్వర్‌రెడ్డి,వెంకటసుబ్బయ్య, శివరాముడు ,రామకృష్ణ,మధుసూదన్‌రావు,రాజేశ్వరరావు,చిన్న వెంకటయ్య,చిన్న మద్దిలేటి,సుబ్బారెడ్డి,మండలంలోని అన్ని శాఖల అధికారులు,ఎస్ఐ పి.రామిరెడ్డి,గ్రామసచివాలయ సిబ్బంది,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో 22 మంది విద్యార్థులు ఎంపిక

**ఆదోనిలీగల్, నవంబర్26, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఆర్ట్ ్స కాలేజీలో శుక్రవారం జరిగిన టెక్నాలజీస్ వారు నిర్వహించిన కళాశాల ప్రాంగణం ఎంపికలో ఆర్ట ్స కళాశాలకు చెందిన 22 మంది ఎంపిక య్యారు. ఈ మేరకు ఆ కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌లు ఎంపికై విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు ఏ కాంపిటీషన్‌లైనా రాణించగలరని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ప్లేస్‌మెంట్ అధికారి రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విశాఖ శారదాశంకరపీఠం ఉత్తరాధికారి ఆదోని పర్యటన

**ఆదోనిలీగల్, నవంబర్26, ప్రభాతవార్త ;** విశాఖ శారదా శంకరపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతిస్వామి శనివారం ఆదోని పట్టణంలోని శిల్పా రాఘవరెడ్డి, వాల్మీకిబోయ కారొపప్రెషన్ చైర్మన్ డా.మధుసూదన్ ఇంటికి వచ్చి పాద పూజలు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం భక్తాదులకు ఫలాక్షితలు ఇచ్చి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం, మంత్రాలయం రాఘవేంద్రస్వామి పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్, అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ, నఖాతే శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీమోర్చా అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**కర్నూలు విద్య, నవంబరు 26, ప్రభాతవార్త:** జిల్లా భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చ అధ ్వర్యంలో 73వ రాజ్యాంగ దినోత ్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా ఎస్సీమోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ అధ్వర్యంలో పాతబస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసంరద ్భంగా ఆయన మాట్లాడుతూ 80 రాజ్యాంగాన్ని అధ్యాయనం చేసి భారత భావితరాలకు ఎటువంటి న్యాయరాజ్యాంగమైన సమస్యలు తలెత్తుకుండా భారతదేశంలో భగవత్‌గీతను, బైబిలును, ఖరాన్‌ను గౌరవించబడేవిధంగా భారతరాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీమోర్చ అధ్యక్షులు శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సీ మోర్చ ఇన్‌చార్జీ కాలింగి నరసింహావర్మ, మహిళా మోర్చ అధ్యక్షులు మాలతి, రచ్చబండ అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సత్యాబాబులు పాల్గొనా ్నరు.

**కెపి.రామ్మోహన్‌రెడ్డి సహకారం:** మరోవైపు వైసీపీ నేత కెపి రామ్మోహన్‌రెడ్డి పైప్‌లైన్ ఏర్పాటు కోసం రూ.1.50లక్షల సొంత నిధులు వెచ్చించారు. పైప్‌లైన్ లేబర్ వర్క్, మరమ్మత్తుల కోసం తన సొంత వెచ్చించి పనులు చేపట్టినట్లు కెపి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

## 'ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు'

**కనకాద్రిపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 26, ప్రభాతవార్త :** మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో వెలసిన ప్రసిద్ద ఆలయం అయ్యప్పస్వామి దేవస్థానంలో 6వ ఆలయ వార్షికోత్స వ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన పడి పూజ, మెట్ల పూజ, రుద్రాభిషేకం, గణపతి హోమం, రుద్రహోమం, పంచసూక్త హోమాలు నిర్వహించి, వేద పండితులు అలూరు రాఘవేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అంకరణ గావించారు. అనంతరం పుర్ణాహుతిచ మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ నేత విఆర్ రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు విఆర్ లక్ష్మీదేవి, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ రామలక్ష్మణ్ణ, అయ్యప్ప గురుస్వాములు, గ్రామానికి చెందిన అయ్యప్ప మాలాధారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, పూజలు, హోమాల్లో పాల్గొన్నారు.

## 40 లీటర్ల నాటుసారాస్వాధీనం

**- ముగ్గురిపై కేసు నమోదు**

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త ;** మండలంలోని ఎల్‌కే తండా గ్రామశివారులోని కొండల్లో గ్రామానికి చెందిన సుభాష్‌నాయక్, గని గ్రామానికి చెందిన పెద్దన్న, వైకేతాండా గ్రామానికి చెందిన బుజ్జిభాయ్‌లు నాటుసారా బట్టి పెట్టుకుని ఉండి సుమారు 40 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా గడివేముల ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య సిబ్బందితో దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ముద్దాయిలను రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

## నూతన ఆర్టిసి బస్సును ప్రారంభించిన ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి



**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు డిపోకు చెందిన నూతన ఆర్టిసి బస్సును ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి శనివారం ప్రారంభించారు.ముందుగా బస్సుకు ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మంత్రాలయం పుణ్యక్షేత్రం నుండి వివిధ దూర ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని ప్రయాణికులకు,భక్తులకు హామీ ఇచ్చారు.రాష్ట్రంలో మొట్టమొదటి సర్వీసుగా మంత్రాలయంలో ప్రారంభించడం చాలా ధన్యకరమన్నారు.ముందుగా మంత్రాలయం నుండి బెంగళూరు పట్టణానికి ఈ సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం ఆర్టిసి అధికారులు ఎంఎల్ఏను దుశ్శాలువా,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.అంతకుముందు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానిక పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,డిప్యూటీ సిటిఎం వెంకటరమణ,ఆర్ఎం వెంకట్రామం,డిఎం మహమ్మద్ రఫి,కంట్రోలర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన మృతుని కుటుంబసభ్యులు



**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని వడ్డెవీధిలో వడ్డెర పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వి.రామాంజనేయులు(57) అనారోగ్యానికి గురై శనివారం కర్నూలు ప్రభుత్వఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబపెద్దను కోల్పోయిన కుటుంబసభ్యులైన మృతుని భార్య,ఇద్దరు కుమారులు ఆలోచించి జిల్లా అంధత్వ కంట్రోల్ సొసైటీకి మృతుని కళ్లను దానం చేశారు.కళ్లను దానం చేస్తున్న వారికి సొసైటీ వారు అభినందించారు.చనిపోవడం బాధకరమైన విషయం అయిన వారు సమయస్ఫూర్తితో ఆలోచించి తమ కుటుంబపెద్ద కళ్లు ఇతరులకు ఉపయోగపడుతున్నాయంటే అంతే చాలు అన్నారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు భార్య,కుమారులు శ్రీకాంత్,రమేష్,సోదరులు పుల్లయ్య,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సమయకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి




**గోనెగండ్ల నవంబరు 26 ప్రభాతవార్త :** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను జగన్ వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు అంజి,ఆదోని డివిజన్ కార్యదర్శి శివరాజు,సీఐటీయూ నాయకులు రాముడు డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆ సంఘం నాయకులు నిరసన తెలిపారు.అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హనుమతు,నబిసాహెబ్,మాదన్న, దస్తగిరి,మోహన్,బడేసాబ్,లక్ష్మి పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**వెలుగోడు,నవంబరు26,ప్రభాతవార్త :** వెలుగోడు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరుగనున్న ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి.రామలింగారెడ్డి,మక్బుల్‌బాష కోరారు.వారు మాట్లాడుతూ అనూ హాస్పిటల్స్ ఎండి జి రమేష్ ఆధ్వర్యంలో జరుగుతుందని గ్యాస్ట్రో ఎండాలజిస్ట్,బిపి,షుగర్,అర్థోపెటిక్ వైద్యులు వస్తున్నారని తెలిపారు.మండల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మహిళల పట్ల లింగవివక్షత విడనాడాలి



**పాణ్యం, నవంబర్26, ప్రభాతవార్త ;** మండల మిళా సమాఖ్య నందు శనివారం ఏపీఎం ప్రసాద్ అధ్యక్షతన లింగవివక్షతకు సంబంధించి మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలోముందుగా 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ హుసేన్‌బి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే రాజ్యాంగం యొక్క ఔనత్యాన్ని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ హుసేన్‌బి మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు కావడానికి మహిళా సంఘాల పాత్ర అభినందనీయమని కొనియాడారు. అలాగే కాకుండా మహిళలు తమ సంఘాలను సక్రమంగా నడుపుకోవడమే కాకుండా లింగ వివక్షతను కూడా సంఘాల్లో చర్చిస్తూ సమాజాన్ని నిర్మించడంలో మహిళలు తమవంతు పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దస్తగిరి మాట్లాడుతూ మహిళలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పార్వతి, ఏపీఎం ప్రసాద్, ఏరియా కో ఆర్డినేటర్ ఆబురావు ఈఓ అనురాధ, ఐసీడీసీ సూపర్‌వైజర్ పద్మావతమ్మ, హైస్కూల హెచ్ఎం యశోద, సీసీలు రఘురామ, బి.పుల్లన్న, బాలస్వామి, మేరీ, ఎస్‌సీ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## 30లీటర్ల నాటుసారా స్వాధీనం



**దేవనకొండ,నవంబరు 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండ్ల కొండ క్రాస్ దగ్గర 30లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు. శనివారం ఎస్ఐ భూపాలుడు, సిబ్బందితో కలిసి గుండ్లకొండ క్రాస్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మాచాపురం గ్రామానికి చెందిన ఎరుకల వెంకటేష్,ఉప్పరి రంగయ్య,పల్లెదొడ్డి గ్రామానికి చెందిన బోయ గోవిందులు కలిసి నాటుసారాను కలిగి ఉన్నందున వారిని అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి 30లీటర్ల నాటుసారాని స్వాధీన పరచుకుని రిమాండ్ నిమిత్తం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

## లింగ వివక్షతకు ముగింపు పలుకుదాం చూపితే చాలా నేరము : యంఈఓ



**కోవెలకుంట్ల,నవంబరు 26,ప్రభాతవార్త :** మానవుడు చంద్రమండలంల మీద అడుగపెట్టి కంప్యూటరు కాలంలో కూడా వివక్షత చూపడము చాలా నేరమని దానికి ఇక ముగింపు పలుకుదామని యంఈఓ తిమ్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారము స్థానికి వెలుగు కార్యాలయంలో ఎపియం గురుస్వామి అధ్యక్షతన వివక్షతకు ముగింపు పలుకుదామనే కార్యక్రము నిర్వహించారు. ఈసందర్బముగా సమావేషానికి హజరైన యంఈఓ మాట్లాడుతూ మానవుడు చంద్రమండలంమీద అడుగు పెట్టుతున్న అలాఏగ కంప్యూటరు కాలంలో కూడి ఇంకా స్త్రీ,పురుషులు అనే తేడా కొనసాగడము చాల నేరమని దానికి ఈకనైన ముగింపు పలుకాలని కోరారు. దీనిపై రాష్ట్రం ప్రభుత్వం నెల రోజుల పాటు అన్న ఐక్య సంఘాలు సభలు ఏర్పాటు చేసి అవగాహణ కల్పించాలని చెప్పడము చాలా అనందమని చెప్పారు. స్త్రీలు దేశ అధ్యక్షత స్థానములోఅలాగే ప్రదాన మంత్రి గవర్నరు. మంత్రులు ముఖ్యమంత్రులుగా రాజ్యము ఏలుతున్న తరుణంలో ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ ఈ లింగ వివక్షత కొనసాగుతుందని చెప్పారు.ఎపియంగురుస్వామి మాట్లాడుతూ సచివాయల సిబ్బంది అంగన్‌వీడీ, అశావర్కర్లు మహిళా పోలీసులును కొఆర్డినెట్ చేసుకుని అన్న సంఘాలు డిశంబరు 23వరకు అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపరువైజరు, హెడ్‌కానిస్టేబుల్ రాముడు, సిసి నరసయ్య, గోపాల్, సుబ్బమ్మ,వెంకట్రావు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్కంఠంగా సాగుతున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు



**నంద్యాల హాస్పటల్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైకావ్ండో అసోసియేషన్ అధ్వర్యంలో రెండవ రోజు తైక్వాండో చాంఫియన్‌షిప్ పోటీలు శనివారం ఉత్కంఠభరితంగా సాగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 1000 మంది తైకావ్ండో క్రీడాకారులు వివిధ వయసు క్యాటగిరిలు వెయిట్ క్యాటగిరిల్లో హోరా హోరిగా తలపడ్డారు. పోటీలను ప్రేక్షకులు ఉత్కంఠభరితంగా జరిగిన ఆటల్లో నిమగ్నమై చూశారు. తైకావ్ండో ఆటలో విద్యార్థుల్లో శారీరక,మానసిక ఆరోగ్య దీపికలుగా పనిచేస్తాయన్నారు. ఈ ఆటలు ఎంతో నైపుణ్యంతో కొనసాగాలని ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈరోజు అని విభాగాల పోటీల్లో ఫైనల్ దశకు చేరుకున్నాయి. ఆదివారం విజేతలకు బహుమతి ప్రధానం, పథకాలు, యోగ్యత పత్రాలు అందజేస్తారు. పోటీలను రాష్ట్రసంఘం తరుపున ప్రధాన కార్యదర్శి చంద్రమౌలి, నాగూర్‌బాబు, సర్దార్ ఫర్హతుల్లా, మహెబూబ్ బాషతో పాటు 50 మంది రెఫరీలు పర్యవేక్షించారు. క్రీడాకారులకు భోజనవసతి ఓంకారక్షేత్రంలోని కాశీరెడ్డి నాయన అశ్రమ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## సంక్షేమపథకాల రథసారధి జగనన్న

### - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



కంగాటిశ్రీదేవికి గజమాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల రథసారథి జగనన్న అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని సిద్దనగట్లు గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.గ్రామానికి చేరుకోగానే ఆమెకు మహిళలు గజమాలతో స్వాగతం పలికారు.గ్రామంలోని గడపగడపకు ఆమె తిరుగుతూ ప్రజాసంక్షేమపథకాల గురించి వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలను లబ్దిదారులకు అందించారు.ఎమ్మెల్యేకు అడుగడుగున అపూర్వఆదరణ లభించింది.తమ సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రజలు ఎమ్మెల్యేతో అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు,మీ దీవెనలు జగనన్నకు ఉన్నంతకాలం ప్రతిపక్షాలు ఏమి చేయలేవు అన్నారు.మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గత ప్రభుత్వం మోసం చేసి గద్దెనెక్కిందన్నారు.తమ నాయకుడు జగనన్న ప్రజాసంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మారు కాబట్టి తమకు అధికారం ఇచ్చారన్నారు.రాబోవు ఎన్నికల్లో 175 సీట్లకు 175 గెలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు,ఏపిఓ రాజునాయక్,ఏఓ అక్బర్‌బాష,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,కోటిరెడ్డి,ముని,బుక్కాపురం శంకర్‌రెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,మాలిక్‌బాష వైకాపా నాయకులు, సచివాలయం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవయంతో సాగుచేసిన పత్తిపంటను పరిశీలించిన డిపిఎం



**పగిడ్యాల, నవంబరు 26,ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగుచేసిన యువరైతు పగడం వెంకటేశ్వర్లు పత్తిపంటను డిపిఎం నరేంద్రారెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఐదు సంవత్సరాలు నుండి ప్రకృతి వ్యవసాయంతో వివిధరకాల పంటను సాగుచేస్తున్న యువరైతు పగడం వెంకటేశ్వర్లు ఉన్నత విద్యావంతుడైనా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిసూ పలువురి వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పిస్తున్నారు. వెంకటేశ్వర్లు ఖరీఫ్ సీజన్‌లో పత్తిపంటను సాగుచేశారు. అయితే చాలా మంది రైతులు సాగుచేసిన పత్తిపంట వర్షాభావపరిస్థితులవల్ల బాగాలేనందున పత్తిపంటను పాచివేశారు. అయితే వెంకటేశ్వర్లు సాగుచేసిన పత్తిపంటకు ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగుచేసిన నందున ఏలాంటి నష్టంవటిల్లలేదు చీడపీడలుకూడా దరిచేరనందున పంట బాగువుంది. దీంతో సమాచారం తెలుసుకున్న డిపిఎం నరేంద్రారెడ్డి పంటను పురిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ఏలా చేస్తున్నారు ఏలాంటి పద్దతులు పాటిస్తున్నారనీ వెంకటేశ్వర్లు ను ప్రశ్నించి సమాధానం రాబట్టారు. ఇంకా తగిన సూచనలు డిపిఎం వెంకటేశ్వర్లుకు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కోడుమూరు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించం

### - గూడూరు నగర పంచాయతీ చైర్మన్,వైస్ చైర్మన్

**గూడూరు, నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :** కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌పై టీడీపీ నాయకులు ఆకేపోగు ప్రభాకర్ అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లాంలు అన్నారు. శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుంచి కోడుమూరు నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను తిరగి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కే దక్కిందని అన్నారు. నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనంగా వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గతంలో ఆకేపోగు సర్పంచుగా చేసి అనేక ఆరోపణలు వచ్చిన విషయం మారిచారా అని, అలాంటి సంస్కృతి ఎమ్మెల్యేకు రాలేదన్నారు. వైపాకా చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో చేతనైతే టీడీపీ టిక్కెట్ తెచ్చుకొని ఎమ్మెల్యేపై పోటీ చేసి గెలవాలన్నారు. సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు,ఆబేలు, లక్ష్మన్న,దస్తగిరి,మద్దిలేటి,ఖలీల్,కిశోర్,విజయుడు,ప్రవీణ్,దండుశ్రీను,అబీబ్,ఎల్లారెడ్డి,మహేశ్వరరెడ్డి,రామాంజినేయులు,లక్ష్మీకాంతరెడ్డి,సుంకప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెలుతున్న వైసీపీ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,నవంబర్26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలోనే రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ముందుకు వెలుతుందని మంత్రివర్గంలో ఎస్సీలు,ఎస్టీలకు,బీసీలకు పెద్దపీత వేయడం జరిగిందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.శనివారం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు.భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం అనంతరం మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో పేద,బడుగు,బలహీన వర్గాల వారందరికి అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని చెప్పారు. 1950సంవత్సరం జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నవంబర్ 26వ తేదిన రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని తెలిపారు.రాజ్యాంగం కంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనాల రూపకల్పనే కాకుండా దేశంలోని కోట్లాది అణగారిన పేదవర్గాల ప్రజల ఆశయాలను కూడా ప్రతిపాదించాలనేదే అంబేద్కర్ ప్రధాన ఆయశమని తెలిపారు.అలాంటి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుంటే రాజ్యాంగానికి తూట్లు పొడవం చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లకే చెల్లిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలలో ఎన్నికైన ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కులాలతోపాటు అగ్రవర్ణ కులాల వారు కూడా ఆర్థికస్వావలంబన అందించాలన్నదే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,ఈసారి ఎల్లయ్య,తమ్మడపల్లె గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, భానుముక్కల సహకార పరపతి సంఘం అధ్యక్షులు నీలి శ్రీనివాసులు,భానుముక్కల రైతు సంఘం అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి,పట్టణ 6వ వార్డు మెంబర్ సురేష్,నారాయణ,సజ్జాద్ హుస్సేన్,హాజీ హుస్సేన్,విఘ్నేష్,చెన్నయ్య,సుబ్బరాయుడులతోపాటు వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్పస్వాములు

### - పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లె రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానం నందు సుమారు 45 మంది అయ్యప్పస్వాములు ఇరుముడి కట్టుకుని బస్సులో శబరిమలకు శనివారం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు ఎంతో నియమనిష్ఠలతో మాలలు ధరించి ప్రతి రోజు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఇరుముడి కట్టుకుని నేడు శబరిమలకు బయలుదేరడం జరిగిందన్నారు.మాల ధరించడం వల్ల ఆధ్యాత్మిక చింతన కలిగి సన్మార్గంలో,సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగించవచ్చన్నారు.అలాగే మాలధారణ వల్ల వారి కుటుంబాలు స్వామివారి కృపతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటాయని హిందుసోదరుల విశ్వసిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి భరతుడు,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,శ్రీను,నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,రమణ,అయ్యప్పమాలాధారులు,వారి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

**జూపాడుబంగ్లా, నవంబర్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మండ్లెం గ్రామ సమీపంలోని పుల్లయ్య బావి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి డ్రైవం గొల్ల వెంకటరమణ మృతి చెందాడు. నందికొట్కూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకటరమణ మధ్యాహ్నం విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై మండ్లెం వెళతుండగా మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతు కోలుకోలేక శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లుగా కుటుంబీకులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్. తోటి సిబ్బంది మృత దేహన్ని సందర్శించారు నివాళీలు అర్పించారు. డ్రైవర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు

## రాజ్యాంగ పరిరక్షణకు యువత పాటుపడాలి



**నందికొట్కూరు,నవంబర్ 26,ప్రభాతవార్త:** మేధావులు ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన భాధ్యత యువతి యువకులు పాటు పడాలని స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సునీత అన్నారు. శనివారం కళాశాలలో 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతు యువతే దేశానికి పట్టుకొమ్మలని, రాజ్యాంగ చారిత్రక నేపథ్యంను వివరిస్తూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన భాధ్యత ప్రభుత్వాలపైనా మరియు ప్రజలపై ఉందని వారు తెలిపారు. అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్న సిద్ధరామ పండితారాధ్యశివాచార్యలకుస్వాగతం పలికి పాములపాడు వాసులు

**పాములపాడుటౌన్,నవంబరు26,ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ 1008 శ్రీశైల జగద్గురు పీఠాధీశ్వరులు డా॥ చెన్న సిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వాములకు పాములపాడు మండల ప్రజలు శనివారం ఘనస్వాగతం పలికారు.వివిధ ధార్మిక సామాజిక జనజాగృతి పాదయాత్ర కార్యక్రమాల్లో భాగంగా పండితారాధ్య శివాచార్యులు అక్టోబరు 29న కర్ణాటక రాష్ట్రం బెళగావి జిల్లా శ్రీక్షేత్రం నుంచి శ్రీశైలంకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు.మండల ప్రజలు పండితారాధ్యులను దర్శించుకొని పునీతులు అయ్యారు.

## హెచ్ఐవి , ఎయిడ్స్‌పై అవగాహన



**నంద్యాల హాస్పటల్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ నంద్యాల జిల్లా వారు కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా, హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు సర్పంచ్ జి ప్రతాప్ సమక్షంలో నంద్యాల మండలం పోలూరు గ్రామంలో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి గ్రస్థుల పట్ల వివక్ష, చిన్నచూపు లేకుండా ఎలాగు సమాజంలో కలిసి జీవించాలి అదేవిధంగా క్షయ, సుఖ వ్యాధులు, కండోమ్ యొక్క ఉపయోగాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో పంచాయితీ సెక్రటరీ లక్ష్మన్న,చైల్డ్ ఫండ్ ఇండియా సూపర్‌వైజర్ మీరమ్‌రెడ్డి, లింకు వర్కర్ ఉశేని, శంబు ప్రసాద్, కళాజాత తదితర బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల పాకగా మారిన గ్రామ సచివాలయం



**హొళగుంద,నవంబరు 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హొన్నూరు గ్రామంలో గ్రామ సచివాలయం పశువుల పాకగా మారిందని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ సచివాలయం ముందు పశువులను కట్టేసి అపరిశుభ్రంగా ఉందన్నారు. అలాగే మురికి నీరు చేరి దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు. సచివాలయం ఆవరణం మొత్తం దుర్గంధంగా ఉండి దుర్వాసన వెదజల్లుతుందని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల పాములు,తేళ్లు పట్టపగలే వస్తుండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కార్యాలయం ఎప్పటికీ మూసి ఉంటుందని ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా ఈ ఊరి మొహం చూడలేదని ప్రజలు వాపోయారు. పశువుల పాకగా ఉన్న సచివాలయాన్ని ప్రజా కార్యాలయంగా తీర్చిదిద్దాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## శబరిమలై వెళ్లె అయ్యప్పస్వాములకు నంద్యాల నుంచి స్పెషల్ ట్రైన్

### -ఎంపీ పోచా వినతిమేరకు..... - రైల్వేశాఖ ఉత్తర్వులు



**నంద్యాల విద్య, నవంబరు 26, ప్రభాతవార్త:** ఇటీవల నంద్యాల పర్యటనకువచ్చిన రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కలిసి నంద్యాల నుంచి శబరిమలైకు స్పెషల్ ట్రైన్ నడపాలని వినతిపత్రం అందజేశారు. ఇచ్చినమాట ప్రకారం రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ నంద్యాల మీదుగా శబరిమలై వెళ్లెందుకు స్పెషల్‌ట్రైన్ ఏర్పాటుచేస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఆ ఉత్తర్వుల మేరకు డిసెంబరు 22 నుంచి నరసాపురం టు శబరిమలైకు వయా నంద్యాల మీదుగా అయ్యప్పస్వాముల సౌకర్యార్థం స్పెషల్ ట్రైన్‌లను ఏర్పాటు చేశారు. వారి సౌకర్యార్థం ఈస్పెషల్ ట్రైన్ డిసెంబరు 22 రాత్రి 9 గంటలకు నరసాపురంలో ప్రారంభమై 23 ఉదయం 6.30 గంటలకు నంద్యాలకు చేరుకొని మరసటిరోజు ఉదయం 24వ తేది 5.30 గంటలకు కొట్టాయం రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుంది అక్కడి నుంచి మరలా ఉదయం 9.30 ప్రారంభమై మరసటిరోజు 25వ తేది ఉదయం 9.50కి నంద్యాల రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుంది. నరసాపురం నుంచి పాలకొల్లు, భీమవరం, బీమవరం టౌన్, అకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, కృష్ణకెనాల్, గుంటూరు జంక్షన్, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్డు కంభం, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, కమలాపురం, కడప, నందలూరు. రాజంపేట, కోడూరు. రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్‌పాడి, జొళ్లపేటాయి, సేలం, ఈరోడ్, చిరుపూర్, కొయంబత్తూరు, త్రిశూల్, అల్వా, యర్నాకులం టౌన్‌కొట్టాయంకు స్పెషల్‌ట్రైన్‌నడుస్తుందని ఉత్తర్వులు జారీచేశారు.

## లింగవివక్షతకు ముగింపు పలకాలి

**ప్యాపిలి నవంబరు26(ప్రభాతవార్త ):** లింగ వివక్షతకు ముగింపు పలకాలని ఇన్‌చార్జ్ తాహసిల్దార్ మారుతి అన్నారు. మండల సమాఖ్య భవనంలో శనివారం మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల గౌరవ ప్రధమైన జీవితానికి ఆటంకాలుగా నిలుస్తునన వివక్ష, భయం, హింసలను నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారిని గౌరవించాలని సూచించారు. మహిళలను శారీరకంగా, మానసికంగా హింసించడం నేరమని గుర్తు చేశారు. ఆడ, మగ అనే తారతమ్యం లేకుండ ఇద్దరు సమానమేనని గ్రహించాలని, లింగవివక్షతను రూపుమాపడానికి ప్రజలు సహకరించాలని కోరారు. మహిళల హక్కులు, సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. లింగవివక్షత నివారణ కోసం, మహిళలపై హింసను నివారించడం కోసం కృషి చేయాలని కోరారు.ఏవో కొండయ్య, ఏపిఎం, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



## నంద్యాల జాయింట్ కలెక్టరుగా టి నిశాంతి



పోటో: 26 ఎన్‌డిఎల్ 09 నంద్యాల జేసి టి నిశాంతి

**నంద్యాల విద్య, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు జరిగాయి. ఇందులో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టరుగా టి నిశాంతిని నియమిస్తు చీఫ్ సెక్రెటరీ సమీర్‌శర్మ ఉత్తర్వులు శనివారం జారీచేశారు. నిశాంతి గతంలో శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ సబ్‌కలెక్టరుగాను, అనంతపురం హౌసింగ్ జాయింట్ కలెక్టరుగా పనిచేశారు. విధులను సమర్థవంతంగా నిర్వహించే పేరున్న టి నిశాంతిని నంద్యాల జిల్లాకు నియమించారు. హౌసింగ్ జాయింట్ కలెక్టరుగా పనిచేస్తుండగానే ప్రసూతి సెలవుల్లో వెళ్లారు. తిరిగి నంద్యాలకు జేసిగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న జేసి నారపురెడ్డి మౌర్యను ప్రసూతి సెలవుల్లో ఉన్నప్పటికి ఆమెను తిరిగి సెక్రెటరీయేట్‌లో రిపోర్టు చేసుకోవాలని ఉత్తర్వుల్లో అదేశించారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

### - వరిగడ్డి ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ



**మంత్రాలయం, నవంబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధి లోని మాధవరం గ్రామ సమీపంలో ఓ వరిగడ్డి ట్రాక్టర్‌ను లారీ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. తద్వారా తృటిలో ప్రమాదం తప్పినట్లయింది. వివరాల మేరకు నందవరం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు కర్ణాటకలోని గిల్లేసూగూరు క్యాంపులో పశుగ్రాసం నిమిత్తం వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తీసుకొని వస్తుండగా వెనుకనుండి వస్తూ ఓ లారీ ఈ ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రాణాపాయం తప్పడంతో తృటిలో ప్రమాదం తప్పినట్లయిందని స్థానికులు తెలిపారు.

## ఎంటీఎస్‌పై ఎంపీఈఓలు ఎమ్మెల్యేకువినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీఈఓలు

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఏపీ ప్రభుత్వ వ్యవసాయశాఖలో పనిచేసుత్న్న 1611 మంది ఎంపీఈఓలు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి శనివారం ఎంటీఎస్ (మినిమమ్ టైం స్కేల్) ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడివేముల ఎంపీఈఓలు రామకృష్ణ, రేవతి, మంజుల, శ్యామల, మాధవీలత, కవితభాయి పాల్గొన్నారు.

## 40 లీటర్ల నాటుసారాస్వాధీనం

### - ముగ్గురిపై కేసు నమోదు

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త ;** మండలంలోని ఎల్‌కే తండా గ్రామశివారులోని కొండల్లో గ్రామానికి చెందిన సుభాష్‌నాయక్, గని గ్రామానికి చెందిన పెద్దన్న, వైకేతాండా గ్రామానికి చెందిన బుజ్జిభాయ్‌లు నాటుసారా బట్టి పెట్టుకుని ఉండి సుమారు 40 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా గడివేముల ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య సిబ్బందితో దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ముద్దాయిలను రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

## జగనన్న కాలనీనీ తనికీ



**భీమునిపాడు(కోవెలకుంట్ల) నవంబరు 26, ప్రభాతవార్త :** మండల పరిదిలోని భీమునిపాడులో జగనన్న కాలనీణి యంపిడిఓ మహమ్మద్‌దౌలా, ఈఓపిఆర్డి రాదికతో కలిసి తనీకీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కళ నేరవేర్చడానికి కోట్లు రూపాయలు ఖర్చు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టిందని వాటిని లబ్దిదారులు త్వరిత గతిని పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గృహణ నిర్మాణ శాఖ డిఈ క్రిష్ణారెడ్డి పంచాయితీ సెక్రటరీ నాగలక్ష్మిసిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలను పరిశీలించిన హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్

**కౌతాళం, నవంబర్26, ప్రభాతవార్త ;** హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వై. శివనాగేశ్వర్‌రావు హౌసింగ్ కాలనీలను శనివారం మండల అధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలోని హాల్వి, గుడికంబాల గ్రామాల్లోని జగనన్న కాలనీలను పరిశీలించి నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. ప్రతి శనివారం జగనన్న కాలనీలను పరిశీలించి పురోగతిపై సమీక్షించడం జరుగుతుందన్నారు. నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. ఈయన వెంట తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, ఏఈ నూర్ ఉన్నారు.



## తప్పాలులేని ఓటర్ల జాబితాను రూపొందించాలి

### - బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించండి- ఎల క్ట్రోరల్ రోల్ రాష్ట్ర అబ్జర్వర్, కలెక్టరు

**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్త:** ఓటర్ల జాబితాలో తప్పొప్పులు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ డి మురళీధర్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్, డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు తప్పొప్పులు లేని ఓటర్ల జాబితా కీలకమన్నారు. 01-01-2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటుహక్కుగా నమోదుచేసుకోవాలన్నారు. డిసెంబరు 8వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. డిసెంబరు 26లోగ విచారించి అర్హులైన ఓటర్ల జాబితాను వచ్చే ఏడాది జనవరి 5వతేదిన తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా తయారిపై ప్రతే ్యక దృష్టిపెట్టాలన్నారు. నేడు రాజకీయపార్టీ సమావేశంలో అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా రేషియోలో జిల్లా అవరేజ్ 1శాతం నియోజకవర్గ అవరేజ్ 3శాతం, డివియేషన్ ఉన్న క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఎన్నికల సంఘం అదేశించిందన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే అంశాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సయ్యద్ రహమాన్ బాష, టిడిపి పార్టీ తరుపున జి శ్రీనివాసులు, వైసీపీ తరుపున అనిల్ అమృత్‌రాజు, రామిరెడ ఇడ, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఎఈఆర్వోలు పాల్గొన్నారు.



కలెక్టరుతో ఎలక్ట్రోరల్ రాష్ట్ర పరిశీలకులు మాట్లాడుతున్న దృశ్యం

## అంబేద్కర్ నాకు స్ఫూర్తిధాయకం : ఎమ్మెల్యే

**నందికొట్కూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:** అతి చిన్న వయస్సునుండే ఎన్నో కష్ట, నష్టాలు, అవమానాలు ఎదుర్కొని దేశం యావత్తు కొనియాడేలా ఎదిగిన డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ నాకు స్ఫూర్తిదాయకని, నియోజకవర్గం ప్రజల కోసం ఎన్ని అవాంతరాలు ఎదురైన చేతనైనంత వరకు అన్నింటిని దాటుకుంటు ముందుకు సాగుతానని శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ అన్నారు. శనివారం భారత రాజ్యాంగ అమోద దినోత్సవం సంధర్భంగా ఆయన పట్టణంలోని డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు 1949 నవంబర్ 26న డా. బి. ఆర్. అంబేద్కర్ రూపొంధించిన భారత రాజా ్యంగం రచించి నేటి 73 ఏళ్ళు పూర్తి అయిన సంధ్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్‌మోహాన్‌రెడ్డి ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహించడ మైందన్నారు. దేశంలో అత్యంత వెనుకబడిన బడుగు బలహీన వర్గాల కోసం డా. బి. ఆర్. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు వల్ల నేడు ఎంతో మంది ఉన్నస్థాయిలో నిలిచారని అందులో నేను కూడ ఎమ్మెల్యేగా పదవి పొంది ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగడం నా అదృష్టంగా బావిస్తున్నాని, ఆంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎలాంటి రాజీ లేకుండా ప్రజల కోసం పనిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు. బాపూజి కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఏర్పడాలని ముఖ్యమంత్రి వై. యస్. జగన్‌మోహాన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తెచ్చాడని, అలాగే అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అంధించిన ఘనత సి. యం. జగన్‌మోహాన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు చెరుకుచెర్ల రఘురామయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షుకూర్‌మియ్య, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్ హుశ్సేన్, ధర్మారెడ్డి, వైకాపా నాయకులు విక్టర్‌బాబు, తలముడిపి సిద్దారెడ్డి, డా. వనజ, రిటైర్డ్ ఎస్సై జాన్, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన - పత్తికొండ ఎమ్మెల్యే

**వెల్దుర్తి, నవంబర్26, ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన అందిస్తున్నారని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్‌లో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవంను మండల వైకాపా కనీ ్వనర్ బొమ్మనరవిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవి బొమ్మనరవిరెడ్డి, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వైకాపా నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం జరిగిందన్నారు. అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందిందన్నారు. రచన కమిటీకి అధ్యక్షతన వహించిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనమందరం నడుచుకుంటున్నామన్నారు. భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా కమిటీ ఏర్పాటైందన్నారు. గత ప్రభుత్వంను పాలించిన చంద్రబాబునాయుడు దళితులను అగౌరవ పరిచేలా మాట్లాడారన్నారు. ఇక ఈ మధ్యనే ఇప్పటం విషయంలో పవన్‌కళ్యాణ్ వైకాపా ప్రభుత్వంపై విమర్శలు చేసి ఉనికి కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే కోర్టు సైతం ఇప్పటం విషయంలో సరైన నిర్ణయం తీసుకుందన్నారు. జనాభా పెరుగుతున్న తరుణంలో అబివృద్ధికై రోడ్ల విస్తరణ చేయాల్సిందేనని ఇందుకు అందరు సహకారం అందించాలన్నారు. బడుగు, బలహీనవర్గాల వారికి జగనన్న ప్రభుత్వంలో మేలు జరుగుతుందన్నారు. విద్య, వైద్యంకు వైకాపా ప్రభుత్వం కోట్లాది రుపాయలు వెచ్చిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆగస్టీన్, బుక్కాపురం శంకర్‌రెడ్డి, బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, వెంకటనాయుడు, ఆరిఫ్, రాజు, దేవరాజు, హఫీజ్ పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు పాలాభిషేకం చేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు

## భారత్ శక్తి అంతా రాజ్యాంగంలోనే ఉంది..!



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

**ఆదోని, నవంబరు 26, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే ప్రజాస్వామ్య దేశాలకు అసలు సిసలైన స్ఫూర్తి మన భారత రాజ్యాంగం అని భారత్ శక్తి అంతా రాజ్యాంగంలోనే ఉందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహదేవప్ప పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్బంగా శనివారం మండల పరిధిలోని మండగిరి గ్రామ పంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహదేవప్ప ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిందని 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. అన్ని కులాలు అన్ని మతాలు అన్ని జాతుల విభిన్న భాషల ఐక్యతకు భారత రాజ్యాంగం ఎంతో విలువనిచ్చి వాటికి పెద్దపీత వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు నరసింహు లు, జై భీమ్ అధ్యక్షుడు నాగరాజు, యూత్ అధ్యక్షుడు అశోక్‌కుమార్, మాలమహానాడు నందవరం అధ్యక్షులు శ్రీనివాసులు, యూత్ అధ్యక్షుడు అరవింద్, మరకట్టు కృష్ణ, ఉమేష్, యాపమాను శేఖర్, కల్లుపోతుల రాఘవ, చిన్న మణికంట వికాస్, మల్లికార్జున, జీవన్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గిరి తదితరులున్నారు.

## పంటనమోదు చేసుకున్న ప్రతిరైతు ఫిజికల్ అక్నాలజిమెంట్ తీసుకురావాలి



**దేవనకొండ, నవంబరు 26, ప్రభాతవార్త :** పంటనమోదు చేసుకున్న ప్రతిరైతు రైతుభరోసా కేంద్రానికి వెళ్లి ఫిజికల్ అక్నాలజిమెంట్ పేపర్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని వ్యవసాయాధికారి సురేష్‌బాబు రైతులకు తెలిపారు. శనివారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలోని ఆర్‌బికె కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ కోసం వేలిముద్రలు వేయని రైతులు ఈ నెల 30వ తేదీలోపు తప్పనిసరిగా వేలిముద్రలు వేయాలని సూచించారు. విహెచ్‌ఏ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రతి లబ్దిదారుడు జగనన్న గృహం నిర్మించుకోవాలి

**గోనెగండ్ల నవంబరు 26 ప్రభాతవార్త :** జగనన్న గృహం మంజూరైన ప్రతి లబ్దిదారులతో గృహన్ని వెంటనే నిర్మించుకోవాలని తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, హౌసింగ్ డీఈ ప్రసాద్ కోరారు. శనివారం మండల పరిధిలోని అలువాల గ్రామలంలో జగనన్న కాలనీలో పర్యటించారు. ఎన్ని గృహాల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. ఇంకా ఎన్ని కావాల్సి వుంది. ఇంకా ఎన్ని గృహాల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. అయితే ఎందుకు కాలేదు అని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మండలం లో ప్రతి శనివారం అధికారుల హౌసింగ్ డే గా గుర్తించి మండలంలోని అధికారుల తహశీల్దార్, ఎంపీడీవో, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, విద్యుత్ ఏఈలతో పాటు ప్రత్యేక అధికారి, సేల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ సభ్యులు ఒక ప్రత్యేక టీమ్‌గా ఏర్పడి గ్రామాల్లో పర్యటించాలని గృహనిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. గృహాలు నిర్మించుకోక పోతే ఎందుకు నిర్మించుకోలేదో తెలుసుకోవాలి, లబ్దిదారులకు కవాల్సిన ఇసుక, సిమెంట్, స్టీల్ ప్రభుత్వం సకాలంలో ఇస్తుందని తెలిపారు. అలాగే కాలనీల్లో రోడ్డు, నీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులను కోరారు. ప్రతి లబ్దిదారునిచే ఇళ్లు కట్టించడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఇందుకు గా ను ప్రతి అధికారి సహకారించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భాషా, ఏఈ లక్ష్మన్న, విద్యుత్ ఏఈ ప్రసాద్, కార్యదర్శి సోమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకుంటాం

**సిబెళగల్, నవంబర్26, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకుంటామని కర్నూలు డీఎస్పీ కె. వి. మహేష్ చెప్పారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం సిబెళగల్ పోలీస్‌స్టేషన్‌ను, రికార్డులను డీఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇసుక అక్రమ రవాణా, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్, ఎస్ఐ ఏ. సి. పీరయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నమో నమ: అంజనీ పుత్ర:..

### :-వైభవంగా శ్రీ ఆంజినేయస్వామి రథోత్సవం -అలరించిన నందికోల సేవ..



**పెద్దభూంపల్లి(కోసిగి), నవంబరు 26, ప్రభాతవార్త :** కార్తీక పూజల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో శనివారం సాయంత్రం పెద్ద భూంపల్లి గ్రామంలో జరిగిన రథోత్సవంలో అంజినేయ స్వామి నామ స్మరణ మారు మ్రోగింది. గ్రామంలోని అంజినేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. అంజనీ పుత్ర నమోనం: అంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.. ఈ రథోత్సవ కార్యక్రమానికి మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్నలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.. ప్రతి సంవత్సరం మార్గ శిర పాద్యమి రోజు నిర్వహిస్తున్న ఈ రథోత్సవంకు కోసిగి మండల ప్రజలే కాక మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని ప్రాంతాలనుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముఖ్యంగా దేవాలయం నుండి బయలుదేరిన రథోత్సవం గ్రామవీధుల గుండా వెళ్లింది. ఈ రథోత్సవంకు ముందుగా భక్తులు చేసిన జయజయ ధ్వనులు పలువురిని అలరించింది. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు అడుగడున రథానికి నీరాజనాలు పలికారు. భక్తి శ్రద్దలతో రథాన్ని ముందుకు లాగుతుండగా జయ జయ నృసింహస్వామి నామ స్మరణతో ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. హారతులు, టెంకాయలతో గ్రామస్థులు నరసింహ స్వామికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగవేణి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, దొడ్డి నరసన్న, గ్రామ నాయకులు గట్టు భీమయ్య, లక్ష్మిరెడ్డి, గడ్డం అంజినయ్య, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్బంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ రాజారెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## నిర్మాణాలు వేగవంతం చేయండి



లేఔట్లను పరిశీలిస్తున్న అధికారులు

**హాలహర్వి, నవంబరు 26, ప్రభాతవార్త :** వైఎస్సార్ జగనన్న ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ డిఈ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ ఆంటోనిలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన హాలహర్విలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో హౌసింగ్‌డే సందర్భంగా సచివాలయ అధికారులు, హౌసింగ్ ఏఈ, వర్క్ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణాలు డిసెంబరు 21లోపు పూర్తి చేయాలని సచివాలయ సిబ్బంది, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశించారు. హౌసింగ్ డే సందర్బంగా జైహోసల్లి, గూళ్యం గ్రామాల్లో జగనన్న లేఔట్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని వీలైనంత సమయం ఎక్కువ కేటాయించాలని అధికారులకు సూచించారు. ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి కొరత లేకుండ చూడాలని, డిసెంబరు 21కల్లా 100శాతం పూర్తి అయ్యేవిధంగా చూడాలని పేర్కొన్నారు. లేఔట్లలో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేసరికి డ్రైనేజీలు, విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. ఇసుక, సిమెంటు కొరత లేకుండ అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేయాలని, ఇంటినిర్మాణం ప్రగతిపై అధికారులు నిరంతరం పరిరక్షించి సమీక్షించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరణబసప్ప, వర్క్ఇన్‌స్పెక్టర్ గాదిలింగప్ప, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చంద్రబాబు, మెహిబూబ్ భాష, శివయ్య, రంగస్వామి, రామకృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ గౌతమి, సునీల్, వాణి, అరుణ జ్యోతి, వాసవి, వెల్ఫేర్ అసిస్టెంట్లు రోషన్‌వలి, శివరాం, రాజశేఖర్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనికి విచ్చేసిన విశాఖ శారదా శంకరపీఠం ఉత్తరాధికారి



శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామితో పట్టణ నాయకులు

**ఆదోని, నవంబరు 26, ప్రభాతవార్త :** విశాఖ శారద శంకరపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారు శనివారం పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని శిల్పా రాఘవరెడ్డి, వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్‌ల ఇంటికి వచ్చి పూజలు చేశారు. అనంతరం భక్తాదులకు ఫలాక్షితలు ఇచ్చి ఆశీస్సులు అందచేశారు. తదనంతరం ఉరుకుంద ఈరన్నస్వామి, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దేవస్థానం పర్యటనకు బయలుదేరి వెళ్లారు. స్వామి వారి వెంట ఏపి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంతు, అర్చక, పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ, నఖాతే శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తోనే సమస్యలు పరిష్కారం - కర్నూలు డి.ఎస్.పి మహేష్



గూడూరు పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డి.ఎస్.పి

**గూడూరు, నవంబర్ 26 ప్రభాతవార్త :** లోక్ అదాలత్‌తోనే కేసులు పరిష్కారం అవుతున్నాయని కర్నూలు డి.ఎస్.పి మహేష్ అన్నారు. శనివారం ఆయన గూడూరు పోలీసు స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాటా ్లడుతూ గూడూరు పోలీస్ స్టేషన్‌లో గత సంవత్సరం నుంచి 350 కేసులు నమోదైనట్లు ఇందులో 280 కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యావన్నారు. ఈ ఏడాది 18 కేసులు మాత్రమే నమోదు కాగా ఇందులో 11 కేసులు పరిష్కరించగా మిగతా 7 కేసులు మాత్రం కోర్టులో ఉన్నాయన్నారు. గూడూ రు ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి పట్టణంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఎప్పిటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని, అలాగే అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచారని, ఇక్కడి పోలీసుల పనితీరుపై డి.ఎస్.పి సంతృప్తి చెందారు. ఈ పరిశలనలో కోడుమూరు సిఐ శ్రీద్దర్‌లు ఉన్నారు.

## జడ్పీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పిస్తున్న సిబ్బంది

**కర్నూలు జిల్లా పరిషత్, నవంబర్ 26, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ సమావేశ భవనంలో భారత రాజా ్యంగ దినోత్సవాన్ని జడ్పీ డిప్యూటీ సిఈఒ ఇ. వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాతఅయిన డాక్టర్ బాబా సాహెబ్ అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను, ఆదేశ సూత్రాల యొక్కభావజాలంను సిబ్బందికి వివరించారు. అనంతరం జడ్పీ సిబ్బంది చేత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. కార్యాలయ వివిధ విభాగాల ఏఒలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పి. ఆర్‌లో:-** జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయంలో పిఆర్ ఎస్. ఈ కె. సుబ్రహ ్మణ్యం ఆధ్వర్యంలో సిబ్బంది అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి సంవిధాన్ దినస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగానిన ఆమోదించి నేటికి 73 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగాఅంబేద్కర్ పేద, పీడిత ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. పిఆర్ ఇఇలు, డిఇలు, సిబ్బంది, సఫాయి కర్మచార్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం

### :- ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**ఆలూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేద్దామని ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పట్టణంలోనిఆర్‌అండ్‌బి అతిథిగృహంలో వైసిపి లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి లక్ష్మికాంత్ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 73సం॥లు పూర్తి చేసుకుని 74లోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తెలుసుకుని ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల వీరేష్, బార్ అసోసియేషన్ కార్యదర్శి రవి, సీనియర్ న్యాయవాది వాయుజీవోత్తమరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమమే ఆర్‌జెయూపి ధ్యేయం

**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వానికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తు పిఆర్‌సికి సంబంధించిన విలువైన సమాచారాన్ని కరదీపికలో వచ్చిన విలువైన పుస్తకమని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎం అనురాధ పేర్కొన్నారు. శనివారం ఆర్‌జెయూపి అధ్వర్యంలో పిఆర్సీ జిఓల కరదీపక అవిష్కరించారు. రాష్ట్రజాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజీ వీర బ్రహ్మం అధ్వర్యంలో డిఇఓ కార్యాలయంలో కరదీపకను విడుదల చేశారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ వేతన సవరణకు సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ ఉత్తర్వులను సంకళం చేసి ఒకపుస్తకరూపంలో విడుదల చేయడం శుభపరిణామం అన్నారు. ఎంతో శ్రమకోర్చి విశ్లేషణ చేసి ఈపుస్తకాన్ని రూపకల్పన చేశామన్నారు. అవసరమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఉచితంగా అందిస్తామన్నారు. అన్నిరకాల ఉత్తర్వులను ఒక పుస్తకరూపంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోస్పాడు మండల ఎంఇఓ కరీమ్, ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేషఫణి, కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, సంఘ ప్రతినిదులు నరేంద్ర, మాబుబాష, లింగమయ్య, ఉశేన్‌మియా, పాల్గొన్నారు.

